జాతీయవార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 30-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 552 పేజీలు: 4 వెల : రూ.7

# అదనం పేరిట.. దోపిడీ!



**✳ బస్తాకు 5 నుంచి 8 కేజీల వరకూ అదనంగా ధాన్యం తీసుకుంటామంటున్న మిల్లర్లు ✳ రైతు ఓకే అంటేనే ధాన్యం లోడు దించుతున్న మిల్లర్లు ✳ లేదంటే.. మిల్లు వద్దే ధాన్యం నిల్వలు ✳ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం ✳ సిండికేట్‌గా మారిన మిల్లర్లు ✳ ఎల్‌ఎన్‌పేట మండలంలో మారని మిల్లర్ల తీరు ✳ పట్టించుకోని పాలకులు ✳ ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**





**ఎల్‌ఎన్‌పేట, డిసెంబరు 29(వార్త):** ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆరంభంలో మొదలైన దోపిడీ పర్వం ఎంచక్కా కొనసాగుతునే వస్తోంది. ఎండనకా వాననకా ఆరుగాలం కష్టపడి రైతు పండించిన ధాన్యాన్ని మిల్లర్లు సిండికేట్‌గా మారి బస్తాకు ఐదు నుంచి ఆరు కిలోల పైబడి మొత్తంలోనే పక్కాగా లూటీ చేస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అన్నీ తెలిసి కూడా అధికార యంత్రాంగం ఉత్తుత్తి హెచ్చరికలు చేసి చేతులు దులిపేసుకుంటోందన్నది అన్నదాతల ఆవేదన. ఏ ప్రభుత్వం వచ్చినా ముందుగా తమది రైతు ప్రభుత్వమని, రైతుల అభ్యున్నతే తమ లక్ష్యం అని అదరగొట్టే ప్రసంగాలు అన్నీ ఇన్నీ కావు. గత రెండు రోజుల క్రితం ఎల్‌ఎన్‌పేట మండలంలోని స్కాట్‌పేట, జాడుపేట, పూశాం తదితర గ్రామాల రైతులు ఎల్‌ఎన్‌పేట మండలంలో పలు రైసుమిల్లులకు ట్రక్ షీట్లు పట్లుకొని ట్రాక్టర్లతో ధాన్యం తీసుకు వెళ్లారు, అక్కడ రైస్ మిల్లర్ల యజమానులు మీరు తెచ్చిన ధాన్యంలో నూకలు ఎక్కువ వస్తాయి, ఐదు నుంచి 8 కిలోలు అదనంగా ఇస్తేనే ట్రాక్టర్ల నుంచి లోడ్ దించుతామని లేకపోతే ఎక్కడ ఇచ్చుకుంటారో ఇచ్చుకోండని బదులిచ్చారు. దీంతో ఆ రైతులకు దిక్కుతోచక స్థానిక తహశీల్దార్, టెక్కలి ఆర్డీవోకు ఫోన్ ద్వారా రైతులు తెలియజేశారు. వెంటనే సంబంధిత అధికారులు ఆయా రైసు మిల్లులకు వెళ్లి ఏదో నచ్చజెప్పి ఆయా రైతుల నుంచి సుమారు 4 కేజీల వరకు ధాన్యం తీసుకుని లోడ్‌లను దింపించారని రైతులు చెబుతున్నారు. ఒక పక్క ట్రక్ షీట్ల జనరేషన్ సరిగ్గా అవ్వడం లేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. తాము దోపిడీకి గురవుతున్నామని తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని అన్నదాతలు వాపోతున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది మిల్లర్లు అదనపు ధాన్యం వసూలుపై సంబంధిత అధికారులు ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోకపోవడంపై ప్రభుత్వ పాలకులు కూడా పూర్తిగా విఫలమయ్యారని రైతులు బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు కలుగుజేసుకొని ఎల్‌ఎన్‌పేట రైస్ మిల్లర్లపై సమగ్ర దర్యాప్తు చేపట్టి రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



# 555 ఫోన్లు రికవరీ





**✳ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ ✳ 80 శాతం ఫోన్లు రికవరీ చేశాం ✳ మొబైల్ పోతే సీఈఐఆర్ పోర్టల్ ఫిర్యాదు చేయండి ✳ సాంకేతిక పరిజ్ఞానంతో నేరాల నియంత్రణ ✳ జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ✳ బాధితులకు ఫోన్లు అందజేత**



**శ్రీకాకుళం క్రైం, డిసెంబరు 29 (వార్త):** మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులకు శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ పోర్టల్ ద్వారా సుమారు రూ.86 లక్షల విలువైన 555 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి సోమవారం అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 2025 సంవత్సరంలో 2,442 ఫిర్యాదులు స్వీకరించగా, వాటిలో ఇప్పటివరకు సుమారు 1,390 మొబైల్ ఫోన్లను ట్రేస్ అవుట్ చేశామన్నారు. మిగిలిన 330 మొబైల్ ఫోన్లను కూడా రికవరీ చేసి త్వరలోనే బాధితులకు అందజేస్తామని తెలిపారు. పోయిన మొబైల్ ఫోన్‌లో ఎవరైనా కొత్త వ్యక్తి సిమ్ కార్డు వినియోగించిన వెంటనే ఆ మొబైల్‌ను ఈ పోర్టల్ ద్వారా ట్రేస్ చేయడం జరుగుతుందని తెలిపారు. అలా గుర్తించిన ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఈ పోర్టల్ ద్వారా మొత్తం 4,770 ఫిర్యాదులు స్వీకరించామని చెప్పారు. ఈ పోర్టల్ ద్వారా నమోదు చేసిన పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లలో సుమారు 60 శాతం ఫోన్లకు ట్రేసబిలిటీ ఉండగా, వాటిలో రికవరీ శాతం సుమారు 80 శాతం ఉందని, మిగిలిన 20 శాతం ఫోన్లను కూడా గుర్తించి రికవరీ చేస్తామన్నారు. జిల్లాలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రతి ఒక్కరూ నిరాశ చెందకుండా వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని, అలా చేస్తే ఫోన్ రికవరీ అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు సేవ చేయడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల నియంత్రణతో పాటు బాధితులకు న్యాయం అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. అతి తక్కువ కాలంలోనే పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసి తమకు అందజేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దూర ప్రాంతాల్లో వినియోగంలో ఉన్న మొబైల్ ఫోన్లను గుర్తించడం, అధిక విలువ గల స్మార్ట్ ఫోన్లను అతి తక్కువ సమయంలో రికవరీ చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీలు కే.వి. రమణ,పి. శ్రీనివాసరావు, ఎస్‌బీ సీఐ ఇమాన్యుయల్ రాజు పర్యవేక్షణలో, సైబర్ ఐటీ సెల్ సీఐ టి.శ్రీను, ఐటీ సైబర్ టీం సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆలయంలో చోరీ



**పోలాకి, డిసెంబరు29 (వార్త):** పోలాకి మండలం ప్రియాగ్రహారం పంచాయతీ పరిధిలోని తెల్లవానిపేట గ్రామ దేవత ఆలయంలో చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గత శుక్రవారం రాత్రి ఇద్దరు ఆగంతకులు ద్విచక్ర వాహనంపై ఆలయానికి చేరుకుని అమ్మవారి మెడలోని పుస్తెలు, వెండి కిరీటం సహా మరికొన్ని విలువైన ఆభరణాలను అపహరించినట్లు సమాచారం. శనివారం రాత్రి ఆలయంలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించగా చోరీ జరిగినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు.

# నేడు ముక్కోటి ఏకాదశి

**✳ వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు**
**✳ వేకువజాము నుంచే ఉత్తర ద్వారా దర్శనాలు**
**✳ భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడండి**
**✳ మంత్రి అచ్చెన్నాయుడు**



**శ్రీకాకుళం, డిసెంబరు 29 (వార్త):** ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని మంగళవారం జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లను నిర్వాహకులు, ఆలయాధికారులు ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తులు ఉత్తర ద్వారా దర్శనం చేసుకునేలా చర్యలు చేపట్టారు. అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో మంగళవారం వేకువజామున ఉదయం 5:30 గంటలకు స్వామి వారి ఉత్సవమూర్తులను అశ్వవాహనంపై అధిష్టింపజేసి, తిరువీధి మహోత్సవం నిర్వహిస్తారు. పుష్య శుద్ధ ఏకాదశి సందర్భంగా ఉదయం పది గంటలకు ఉషా, పద్మిని, ఛాయా సమేత సూర్యనారాయణ స్వామికి శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ తెలిపారు. అలాగే కోదండరామాలయం, నారాయణ తిరుమల, తదితర ఆలయాల్లోనూ ఉత్తర ద్వార దర్శనానికి ఆలయ కమిటీలు, అధికారులు ఏర్పాట్లు చేశారు. అలాగే ఆలయాలన్నింటినీ వివిధ రకాల పూలతో అలంకరిస్తున్నారు. వైకుంఠ ఏకాదశి వంటి అత్యంత పవిత్రమైన పర్వదినాన్ని పురస్కరించుకొని వైష్ణవ దేవాలయాలకు లక్షలాది భక్తులు తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను సోమవారం ఆదేశించారు. భక్తులు ఉత్తర ద్వార దర్శనాన్ని సాఫీగా, సులభంగా చేసుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యూలైన్ల పకడ్బందీ నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎక్కడా తోపులాటలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, భక్తుల ప్రాణ భద్రతే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ శాఖలతో పాటు దేవాదాయ శాఖ, మున్సిపల్ అధికారులు సహా అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి, భక్తులకు ప్రశాంతమైన, భక్తి భావంతో కూడిన దర్శన అనుభూతి కల్పించాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

**పలాస, డిసెంబరు 29 (వార్త):** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ ఆరవ వార్డు పెసరపాడు గ్రామానికి చెందిన రోణంకి సింహాద్రి, రోణంకి సౌమిత్ర, దుంపల సావిత్రి వృద్ధాప్యంతో బాధపడుతూ మృతి చెందినందున వారి కుటుంబాలకు పలాస మునిసిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు సోమవారం పరామర్శించారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని మున్సిపల్ చైర్మన్ తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, సాయం కావాలన్నా తనకు నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు డబ్బీరు నాగభూషణం, వల్లభ వైకుంఠ రావు, బడగల మధు, పైడిబాల ప్రభాకర్ రావు, గ్రామ పెద్దలు బమ్మిడి బాబురావు, మమ్మిడి తిరుమలరావు, మాజీ కౌన్సిలర్ సంపత్‌రావు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## రబీ పంటకు ఎరువులు సిద్ధం చేయండి



**సోంపేట, డిసెంబరు 29 (వార్త):** సోంపేట మండలంలో రబీ పంటకు అవసరమైన ఎరువులను సిద్ధం చేయాలని జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థను వ్యవసాయ సహాయ సంచాలకులు టి.భవానీశంకరరావు, మండల వ్యవసాయ అధికారి బి.నరసింహమూర్తి సూచించారు. సోంపేటలో గల డీసీఎంఎస్ తోపాటు ఎరువులు దుకాణాలను సోమవారం పరిశీలించి రవికి అవసరమైన ఎరువులను సిఫార్సు చేస్తూ నిల్వలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. ఎరువులు వ్యవసాయ శాఖ సిఫార్సులకు అనుగుణంగా రైతులు వినియోగించేలా కొనుగోలు సందర్భంలో తగు సూచనలు ఇవ్వాలన్నారు. విక్రయాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.

## తహసీల్దార్‌ను కలిసిన సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు



**హిరమండలం, డిసెంబరు 29 (వార్త):** హిరమండలం నూతన తహసీల్దార్ బాలకృష్ణను సోమవారం శ్రీకాకుళంనకు చెందిన సోషల్ జస్టిస్ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రామారావు, అధ్యక్షుడు బలగ రామారావు, జిల్లా ఇన్‌చార్జి కర్రి అమ్మారావు కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఉన్న బడుగు, బలహీన వర్గాల వారి భూ సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీరి వెంట సంఘ సభ్యులు శరత్ చంద్ర, బడే కరుణా రెడ్డి, కె.రామారావు తదితరులు ఉన్నారు.

## వ్యాధిగ్రస్తురాలికి ఆర్థిక సాయం




**ఇచ్ఛాపురం, డిసెంబరు 29(వార్త):** కవిటి మండలంలో రామయ్యపుట్టుగకు చెందిన నాగమణి నిరుపేద కుటుంబానిది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి. విధి ఆడిన వింత నాటకంలో ప్రాణాంతకమైన భయంకరమైన వ్యాధితో బాధపడుతూ, చికిత్స కోసం చాలా వరకు ఖర్చు చేశారు. కానీ ప్రస్తుతం చేతిలో చిల్లిగవ్వ లేక ఏమి చేయాలో తోచక తల్లడిల్లిపోతూ మందులకు ఖర్చులు కూడా భరించలేని దీనస్థితికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న కేశుపురం గ్రామానికి చెందిన కాళీసేవా సమితి సభ్యులు తక్షణ సహాయంగా రూ.12,000 ఆర్థికసాయాన్ని అందజేసి ఆసరాగా నిలబడ్డారు.

## రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో సొండిపూడి విద్యార్థుల ప్రతిభ



**మందస, డిసెంబరు 29(వార్త):** సొండిపూడి విద్యార్థులు మరోసారి తమ ప్రతిభ చాటారు. ఇటీవల తిరుపతిలో గల నేషనల్ సంస్కృత యూనివర్సిటీలో కౌశల్ రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించారు. రాష్ట్రంలో గల 26 జిల్లాల నుంచి జిల్లాకు 2టీములు చొప్పున 52 టీములు పాల్గొన్నాయి. క్విజ్ విభాగంలో జిల్లా తరఫున పాల్గొన్న సొండిపూడి జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఐదో స్థానం సంపాదించి, మందస ప్రాంతానికి మంచి పేరు తీసుకువచ్చారు. రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ వీరికి షీల్డ్‌ను అందించారు. వీరికి గైడ్ టీచర్‌గా పి.చంద్రశేఖర్ వ్యవహరించారు. పాఠశాల విద్యార్థులు తెలుకుల నిఖిత, కొర్రాయి ఉష, ఇళ్ల ధనలక్ష్మి, నగిరి మహశ్రీ సంయుక్తంగా రూ.5000 గెలుచుకుని, ప్రశంసలు పొందారు. విజేత లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సుందర్‌సోలమన్, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## బొడ్డఖాళీ వెంకటేశ్వర ఆలయంలో నేడు వైకుంఠ ఏకాదశి పూజలు

**ఇచ్ఛాపురం, డిసెంబరు 29(వార్త):** బొడ్డకాలి గ్రామంలోని కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా స్వామివారికి వైకుంఠ ఏకాదశి వేడుకలు మంగళవారం నిర్వహించనున్నారు. అర్చకుల వేద మంత్రోచ్ఛారణలు, ఆలయ ప్రధాన అర్చకుడు రేజేటి ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరుగుతాయి. పెందుర్తి కనకదుర్గ అమ్మవారి ఆలయ అర్చకుడు దార్లపూడి



సీతారామశర్మ తమ పౌరోహిత్యంతో ఆధ్యాత్మిక శోభను చేకూర్చనున్నారు. ప్రముఖ వాస్తు నిపుణుడు మనోజ్ శర్మ, ఆధ్యాత్మిక కోవిదులు శివప్రసాద్ పండిత్, ప్రవీణ్ కుమార్ శర్మ భాగస్వామ్యం ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వేలాదిగా తరలివచ్చే భక్తులు, తెల్లవారుజామునే ఉత్తర ద్వారం గుండా స్వామివారిని దర్శించుకుని పునీతులవుతారు.

# ప్రజా చైతన్యంతోనే డ్రగ్స్ రహిత సమాజం

**-డ్రగ్స్ రహిత సమాజంతో మంచి భవిష్యత్**

**-హరిపురం.. బాలిగాం జంక్షన్ లో ఘనంగా 'అభ్యుదయ సైకిల్ యాత్ర'**

**-జనసంద్రంగా మారిన హరిపురం**



**మందస, డిసెంబరు 29(వార్త):** బాలిగాం–హరిపురం జంక్షన్ జనసంద్రంగా మారింది. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి పోలీసుల కృషి తోడవ్వడంతో భారీ ఎత్తున ప్రజలు, విద్యార్థులు, యువకులు, నాయకులు, అధికారులు స్థానికులు అభ్యుదయ సైకిల్ యాత్రను విజయవంతం చేశారు. మత్తు పదార్థాలతో కలిగే అనార్థాలను ప్రజలకు వక్తలు వినిపించారు. అభ్యుదయం సైకిల్ యాత్రలో భాగంగా సోమవారం మందస మండలం హరిపురం గ్రామంలో మాదకద్రవ్యాల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన సైకిల్ యాత్ర మరియు అవగాహన కార్యక్రమం కాశీబుగ్గ రూరల్ సీఐ ఎన్ . తిరుపతి రావు,మందస పోలీసు స్టేషన్ ఎస్సై కృష? ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని కోరుతూ.. పాయకరావుపేట నుంచి ఇచ్చాపురం వరకు నిర్వహిస్తున్న అభ్యుదయ సైకిల్ యాత్ర హరిపురం–బాలిగాం జంక్షన్‌కు చేరుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలాస మాజీ శాసనసభ్యుడు గౌతు శ్యామసుందర శివాజీ హాజరయ్యారు. ఈ ర్యాలీ పలాస నియోజకవర్గంలోని మందస మండలం బాలిగాం గ్రామ పంచాయతీ కొర్రాయిగేటు నుండి హరిపురం పెట్రోల్ బంక్ వరకు వేలాదిమంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. 'అభ్యుదయం సైకిల్ యాత్ర– డ్రగ్స్ వద్దు బ్రో' కార్యక్రమంలో మాజీ మంత్రి శివాజీ మాట్లాడుతూ యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే భవిష్యత్ ప్రమాదాలపై అవగాహన కల్పించి, మత్తు పదార్థాలకు నో చెప్పి, ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించారు. అభ్యుదయం సైకిల్ యాత్ర సభ్యులను సత్కరించి అభినందించారు.మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా అభ్యుదయ సైకిల్ యాత్ర ద్వారా జిల్లావ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతోనే మాదకద్రవ్యాలపై సమర్థవంతమైన పోరాటం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలో డ్రగ్స్ ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ముందుకు రావాలని, యువతకు సరైన మార్గనిర్దేశం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజా అవగాహన సభలో పాల్గొన్న వారు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రతిజ్ఞ చేశారు. కాశీబుగ్గ డీఎస్పీ షేక్ సహబజ్ అహ్మద్ మాట్లాడుతూ సైకిల్ యాత్ర రూపంలో ఇలాంటి మంచి కార్యక్రమం ప్రభుత్వం రూపొందించిందని, ఈ కార్యక్రమంతో చైతన్యవంతులు కావాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.మాదకద్రవ్యాల బారిన పడితే విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, కుటుంబాలు, సమాజం తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలిపారు. యువత చదువుపై దృష్టి పెట్టి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. గంజాయి నిర్మూలన అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ఇది ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పిలుపునిచ్చారు. సమాజంలో మార్పు రావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని, గ్రామాల్లో లేదా పట్టణాల్లో మాదకద్రవ్యాల అమ్మకం, రవాణా వంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెనుకాడకుండా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. టోల్ ఫ్రీ నంబర్: 1972/100 లేదా 112కి సమాచారం అందించండి. సమాచారం అందించే వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని పోలీసులు భరోసా ఇచ్చారు. "యువత శక్తి దేశాభివృద్ధికి ఇంధనం కావాలి కానీ వ్యసనాలకు బానిస కాకూడదు" అని డీఐజీ ఆకాంక్షించారు. విద్యార్థులు, యువత క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వైపు దృష్టి సారించాలని, గంజాయి వంటి అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో సైనికుల్లా పని చేయాలని కోరారు. ఆరోగ్యం.. సమాజం .. భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. డ్రగ్స్ వద్దు బ్రో.. అంటూ విద్యార్థులు ప్లకార్డులతో ర్యాలీలో పాల్గొని, నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రజలను చైతన్యం చేశాయి. కార్యక్రమంలో కాశీబుగ్గరూరల్ సీఐ ఎం.తిరుపతిరావు, ఎస్ఐ కె.కృష్ణప్రసాద్, పోలీసులు, నాయకులు, అధికారులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, విద్యార్థులు, పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.








## సామాజిక సేవతోనే మానవ జీవితానికి సార్థకత

**-మాజీమంత్రి గౌతు శ్యాంసుందరశివాజీ**

**-విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం**

**మందస, డిసెంబరు 29(వార్త):** సామాజిక సేవతోనే మానవ జీవితానికి సార్థకత లభిస్తుందని మాజీమంత్రి గౌతు శ్యాంసుందరశివాజీ అన్నారు. హరిపురం గ్రామంలో శ్రీకన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపంలో కోస్టల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన స్త్రీ వ్యాధుల నివారణ ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా శివాజీ మాట్లాడుతూ పేదలకు సామాజిక సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ఉచిత వైద్య శిబిరాలతో పేదలు, రోగులు చెంతకే వైద్యం అందుతుందన్నారు. సమాజా సేవలో కోస్టల్ లయన్స్ క్లబ్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. పేద ప్రజలకై చేస్తున్న సేవలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్య, వైద్యం పేదలకు అందించేందుకు కృషి చేయాలని కోరారు. మారుమూల ప్రాంతాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మొక్కలు నాటి పరిస రాల పరిశుభ్రత వంటి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందాలన్నారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది కోస్టల్ లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు కృషి చేయాలని కోరారు. ఉచిత వైద్య శిబిరంలో 250మందికి ప్రముఖ స్త్రీ వైద్య నిపుణుడు డాక్టర్ సంపతిరావు రాజేంద్రప్రసాద్ వైద్యపరీక్షలు నిర్వహించి, సూచనలిచ్చారు. అవసరమైన రోగులకు ఉచితంగా మందులు అందజేశారు. మెరుగైన వైద్యానికి కొందరు మహిళలను ఎంపిక చేసి, దీరకాలిక వైద్య సహాయ మందిస్తామన్నారు. కార్యక్రమంలో కోస్టల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మార్పు వెంకటేశం, ప్రతినిధులు బైరిశెట్టి గున్నయ్య, పుల్లా వాసుదేవ రావు, కొర్ల కన్నారావు, వైఎస్ఎన్ మూర్తి, మండెల్లి లక్ష్మణరావు, గ్రామ పెద్దలు కొత్ర రామారావు, కొత్ర ఆనందరావు, కొత్ర వైకుంఠరావు, కె. హరినారాయణ, స్థానిక టీడీపీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, దాసరి తాతారావు, ముడుమించి నవీన్‌కుమార్, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ లబ్బ రుద్రయ్య, చౌదరి మురళీకృష, బమ్మిడి కర్రయ్య, దుంకురు తిరుపతి, రాజన మహేష్, ఎ.జోగారావు తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

**జి.సిగడాం, డిసెంబరు 29(వార్త):** పాలఖండ్యాం గ్రామంలో శ్రీ శివరామకృ షఎరువుల దుకాణాన్ని సోమవారం మండల వ్యవసాయ అధికారి బెండి బాబ్జి తనిఖీ చేపట్టారు.రైతులకు ఎరువులు సక్రమంగా అందుతున్నాయా? లేదా? ఎక్కడైనా లోపాలు ఉన్నాయా? అధిక ధరలకు విక్రయిస్తున్నారా! తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. నిల్వలు.. స్టాకు రికార్డుల్లో తేడాలుంటే షాపులను సీజ్ చేస్తామని చెప్పారు.నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎంఆర్‌పీకి మించి ఎరువులను విక్రయిస్తే సహించేది లేదన్నారు.ఆన్‌లైన్ బిల్లులను రైతులకు అందించాలని ఆదేశించారు. వారికి అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను అందించాలన్నారు.రైతుల నుంచి ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు.

### యూరియా కొరత లేదు...

### రైతులు ఆందోళన చెందొద్దు

యూరియా కొరత లేదని, రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అదికారి బెండి బాజ్జి అన్నారు. సోమవారం అయెన ఒక ప్రకటనలో విలేఖర్లు తో మాట్లాడుతూ మండలంలో 21 రైతు సేవా కేంద్రాలు, సొసైటీల ద్వారా 528 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ ఎరువుల దుకాణాల ద్వారా 450 మెట్రిక్ టన్నులు యురియా రైతులకు అందజేశామని మరో రెండు రోజుల్లో 150 నుండి 200 మెట్రిక్ టన్నుల యురియా మండల పలు రైతు సేవా కేంద్రాలకు వస్తుందన్నారు. పిఏసిఎస్ బాతువ 20 మెట్రిక్ టన్నులు, డిఆర్ వలస 20 మెట్రిక్ టన్నులు నడిమివలస 20 మెట్రిక్ టన్నులు పాలఖండ్యాం శ్రీ శివ కృష? ప్రైవేట్ ఎరువుల దుకాణానికి 28.8 మెట్రిక్ టన్నుల యురియా నిలువ అందుబాటులో ఉందని అయెన తెలిపారు.ఆయా రైతు సేవా కేంద్రాల పరిధి రైతులు గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించి ఎరువులను పొందుతారని తెలిపారు.ఆయనతోపాటు అగ్రికల్చర్ అసిస్టెంట్ ముంతా హరీష్ కుమార్ ఉన్నారు.



## ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**మందస, డిసెంబరు 29(వార్త):** రక్తదానంతో ముందుకు సాగుతున్న ఆ నలుగురు ట్రస్ట్ మరోసారి రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. డాక్టర్ కూన మోహన్ బాబు జన్మదిన పురస్కరించుకొని ఆ నలుగురు ట్రస్ట్ ఆధ్వర్యంలో పలాస లేబర్ యూనియన్ సంఘ భవనంలో జరిగిన రక్తదాన శిబిరంలో జన్మ దినాన్ని పురస్కరించుకొని తాను రక్తదానం చేస్తూ రక్తదాన శిబిరాన్ని డాక్టర్ మోహన్ బాబు ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ మోహన్ బాబు ఆ నలుగురు ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు స్వఛరేదంగా రక్తదానం చేయాలని, మీరు చేసిన ఆ రక్తదానంతో కొన్ని ప్రాణాలు నిలపవచ్చన్నారు. పలాస ప్రాణదాత బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. రక్తదాన శిబిరంలో స్వఛరేదంగా 16మంది యువత తమ రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో ఆ నలుగురు ట్రస్ట్ సభ్యులు ఈశ్వరరావు, తేజ, చారి, గణపతి పాల్గొన్నారు. లేబర్ యూనియన్ గౌరవాధ్యక్షుడు సింహాచలం, భీమారావు కోశాధికారి రాము, ప్రధాన కార్యదర్శి సానా ఈశ్వరరావు, ధర్మారావు, మోహన్ పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తిగా నిలిచిన డాక్టర్ రమేష్

**మందస, డిసెంబరు 29(వార్త):** యువతకు సూర్తిగా డాక్టర్ జుత్తు రమేష్ నిలిచారు. నిరుపేద రైతు కుటుంబంలో జన్మించిన ఆయన జుత్తు నిట్(ఎన్ఐటీ) తిరుచిలో పీహెచ్డీ పట్టభద్రుడిగా నిలిచి, ఉద్దానం ప్రాంతానికి గర్వకారణంగా నిలిచారు. మందస మండలంలోని భేతాళపురం గ్రామానికి చెందిన రమేష్ ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రపంచ స్థాయి విద్యాసంస్థ వరకు సాగిన ఆయన ప్రయాణం చదువు పేదరికానికి అడ్డుకాదనే మాటకు జీవంత ఉదాహరణగా నిలుస్తోంది. ఇంతకుముందు నిట్ పంజాబ్‌లో ఎం.టెక్ పూర్తి చేసిన డా. రమేష్ అనేక కష్టాలు, నిరంతర కృషి, అచంచలమైన పట్టుదలతో ఈ ఉన్నత స్థాయిని సాధించారు. ఈ సందరరేగా ఆయనను దుశ్శాలువతో సత్కరించి, మెమెంటో, పుష్పగుఛరే అందజేసి, ఘనంగా సన్మానించారు. దున్నవూరు గ్రామ అల్లుడిగా గ్రామ ప్రజలు ఆయన విజయాన్ని హృదయపూర్వకంగా అభినందించారు. డాక్టర్ రమేష్ మామయ్య బాలిగాం పీఏసీఎస్ ఛైర్మన్ లబ్బ రుద్రయ్య, లబ్బ లోకనాథం అభినందించారు. ఆయన విజయంలో అండగా నిలిచిన భార్య సాఫ్ట్వేర్ ఇంజనీర్ లబ్బ పావని సహకారం కూడా ఉందని పలువురు పేర్కొన్నారు. డా.జుత్తు రమేష్ ప్రయాణం నేటి యువతకు సూర్తిగా, ప్రతీ కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# శ్రీముఖలింగేశ్వర స్వామికి వెండి శఠగోపం సమర్పణ



**జలుమూరు, డిసెంబరు 29 (వార్త):** శ్రీకాకుళం వాస్తవ్యులు శ్రీ ఎం. వెంకట శివ సంతోష్ కుమార్ తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీముఖలింగేశ్వర స్వామి వారికి భక్తిశ్రద్ధలతో వెండి శటగోపాన్ని విరాళంగా సమర్పించారు. ఈ సందరరేగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి వెండి శటగోపాన్ని సమర్పించారు. భక్తుల ఆధ్యాత్మిక అభివ ృద్ధి కోసం మరియు ఆలయ వైభవాన్ని మరింత పెంపొందించాలనే సదుద్దేశంతో ఈ విరాళం అందించినట్లు శ్రీ ఎం. వెంకట శివ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆలయ ఎండోమెంట్ అధికారి ఏడుకొండలు, ఆలయ అధికారులు, అర్చక స్వాములు హాజరై విరాళదాతను సన్మానించి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ విరాళం ఆలయ పరిపాలనకు ఎంతో దోహదపడుతుందని, భవిష్యత్తులో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని ఆలయ ఇ.ఓ పేర్కొన్నరు. భక్తుల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.

# కార్గో ఎయిర్‌పోర్ట్‌ను తక్షణమే రద్దు చేయాలి

## -వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్

**పలాస, డిసెంబరు 29 (వార్త):** కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలు రద్దు చేయాలని, బలవంతపు భూ సేకరణ ఆపాలని కోరుతూ జనవరి 7నుంచి 13 వరకు గ్రామాల్లో మా ఊరు..మా భూములు కాపాడుకుంటామని, ప్రతిజ్ఞ చేయా లని, జనవరి 14న అన్ని గ్రామాలలో ప్రతిపాదిత కార్గో ఎయిర్‌పోర్ట్ పత్రాలను భోగిమంటల్లో వేసి దహనం చేయాలని వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు కొమర వాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, న్యూ డెమోక్రసీ సహాయ కార్యదర్శి వంకల మాధవ రావు, లిబరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రామారావు, పోరాట కమిటీ కార్యదర్శి జోగి అప్పారావు, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనారి మోహన్ రావు, జనశక్తి నాయకులు కోనేరు రమేష్ పిలుపునిచ్చారు. పలాసలో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్గో ఎయిర్‌పోర్ట్ పేరుతో పచ్చని ఉద్దనాన్ని ఎందుకు విధ్వంసానికి పూనుకుంటున్నారని, కేంద్ర పౌర విమానయా శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుని ప్రశ్నించారు. మూడుసార్లు ఎంపీగా ప్రస్తుతం కేంద్ర మంత్రిగా ఉన్న మీరు ఈ 11 సంవత్స రాల కాలంలో కిడ్నీ వ్యాధులు నివారణ కోసం ఏ రోజైనా మీరు చర్యలు తీసు కున్నారా, జీడీకి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతాంగం తీవ్ర దోపిడీ గురవు తుంటే గిట్టుబాటు ధర కోసం ఒక్కరోజైనా కృషి చేశారా, ఎన్నికల్లో జీడి బోర్డు ఏర్పాటు చేసి జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన మీరు ఎందుకు అమలు చేయలేదని వారు కేంద్ర మంత్రిని ప్రశ్నించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి చివర భూముల వరకు నీరు ఇస్తామని చెప్పి గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వలేని మీరు అభివ ృద్ధి కోసం మాట్లాడ్డం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. గతంలో మీగ్రామం దగ్గర్లో ఉన్న కాకరపల్లిలో ముగ్గు



రిని బలిగొని 2020 ఎకరాలు సేకరించి మీరు ఎంత అభివృద్ధి చేశారు, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. ఆభూమి ఇప్పుడు ఎవరి దగ్గర ఉంది ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్గో ఎయిర్ పోర్ట్ పేరుతో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి ప్రజలను నిరాశ్రయులుగా మార్చడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. నేడు అభివృద్ధి ముసుగులో ప్రజల భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం కోసం ప్రయత్నిస్తే ప్రజా ప్రతిఘటన తప్పదని వారన్నారు. కార్గో ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదనలు వెంటనే ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్గో ఎయిర్‌పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు జుత్తు భూపతి, పౌర హక్కుల సంఘం నాయకులు పత్తిరి దానేషు నల్ల పరుశురామ్, బడి సాంబమూర్తి, లోకనాథం, పుట్టి మోహనరావు, గుంటూరు పాపారావు, టి.నాగేశ్వరరావు, టి.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సరుబుజ్జిలి మండల బడ్జెట్ ఆమోదం



**సరుబుజ్జిలి, డిసెంబరు 29(వార్త):** సరుబుజ్జిలి మండల పరిషత్ 2026-2027 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ వివరాలను ఎంపీడీవో ఎం.పావని, ఏవో ప్రసాద్ సభ్యులకు వివరిస్తూ 2025-2026 సవరణ బడ్జెట్, 2026-2027 అంచనా బడ్జెట్ వెల్లడించారు. 2026-2027 అంచనా బడ్జెట్‌లో రూ.26,64,200ల ప్రారంభ నిల్వతో సుమారు రూ.58 కోట్ల రాబడులతో రూపొందించి, దానిలో సుమారు 58 కోట్ల రూపాయల ఖర్చులు చూపుతూ రూ.27,15,200 మిగులు బడ్జెట్ చూపగా సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ శివాల సూర్యనారాయణ అధికారులను ప్రశ్నిస్తూ బడ్జెట్ లో పేర్కన్న అంశాలు సభ్యుల ఆమోదం పొందుతున్నా అధికారులు మంజూరు చేయ డంలో అలసత్వం చూపడం మంచి పద్ధతి కాదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.మధుసూదన్, ప్రత్యేక ఆహ్వానితులు కేవీజీ సత్యనారాయణ, వైస్ ఎంపీపీ గోవింద వెంకట శివానందమూర్తి పాల్గొన్నారు. ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన జరిగిన మండల మండల బడ్జెట్‌ను కూడా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. 2026-2027 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్‌ను రూ.62,842 ప్రారంభ నిల్వతో రూపొందించి రూ.69,592ల ముగింపు నిల్వతో బడ్జెట్‌ను రూపొందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జి.సిగడాం, డిసెంబరు 29(వార్త):** జి.సిగడాంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1976-77 పదోతరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. 48 సంవత్సరాల ముందు జరిగిన జ్ఞాపకాలను అందరూ పంచుకున్నారు. ఈ సమావేశంలో జి.సిగడాం మండల ఎంపీపీ ప్రతినిధి, మండల ప్రజా పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు మీసాల వెంకట రమణ మాట్లాడుతూ ఇన్నేళ్ల తరువాత చిన్ననాటి స్నేహితులను కలుసు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## సోంపేటకు స్పెషల్ విద్యుత్ ఫీడర్ ఏర్పాటు



**సోంపేట, డిసెంబరు 29 (వార్త):** సోంపేట ప్రజలకు మెరుగైన విద్యుత్ మెరుగైన విద్యుత్ సదుపాయం కల్పించేందుకు సంబంధిత అధికారులు అదనంగా మరో విద్యుత్ ఫీడరును ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించారు. సోంపేట సబ్ స్టేషన్ నుంచి జింకిభద్ర వరకు ఒక్కటే ఫీడర్ ఉండడంతో వేసవికాలంలో విద్యుత్ అధిక లోడుతో అనేక చోట్ల లో వోల్టేజి సమస్యలు ఏర్పడడం తరచూ అంతరాయాలు కలిగేవి. ఈ సమస్య నుంచి విముక్తి కలిగించేందుకు కొత్తగా పెద్ద కోమటి వీధి నుంచి మొదలుకొని అటు జింక్ భద్ర వరకు విద్యుత్ ఫీడర్ను కొత్తగా ఏర్పాటు చేశామని అధికారులు పేర్కొ న్నారు. రూ.22 లక్షలతో అదనపు ఫీడర్ పనులు పూర్తి చేసినట్లు పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యజ్ఞేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జగదీష్, నిరంజన్ బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ సోంపేట విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి



**పలాస, డిసెంబరు 29 (వార్త):** ప్లాస్టిక్ వాడకం తో గుండె, శ్వాస కోశ వ్యాధులు , క్యాన్సర్ అంతు చిక్కని వ్యాధులు వస్తున్నాయని పరిశోధకులు తెలిజేస్తున్నారని ప్రముఖ సోషల్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు తెలిపారు. సోమవారం పలాసలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితు లలో ఏ జబ్బు వచ్చిన లక్షలాది రూపాయలు ఖర్చు అవుతున్నాయని, కనుక మన ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తి నిషేధించి ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రధానంగా ఊపిరితితులు వ్యాధులు వస్తున్నాయి దీని వలన గాలిపీల్చడం ఇబ్బంది జరిగి శ్వాస ఆగిపోతుందని, అప్పుడు మనకు మరణం సంభవిస్తుందని, శరీరం లోని అన్ని అవయ వాలు దెబ్బతిని, కండరాల బలహీనత ఏర్పడుతుందని చెప్పారు. ఎముకలు వంకరు లుగా తయారు అవుతాయని, మనకు నడవలేని పరిసితి వస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిషేధించాడనికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని కోరారు. ఆరోగ్యమే మహా భాగ్యం అన్నారు.

## నీరు ఎత్తిపోతోంది..!

### - వెంకటాపురం ఎత్తిపోతల పథకం లీక్

**సారవకోట, డిసెంబరు 29 (వార్త):** వెంకటాపురం సమీపంలో ఉన్న తొగిరి ఎత్తిపోతల పథకం నుంచి సోమవారం నీరు విరజిమ్ముతూ కనిపించింది. ఈ ఎత్తిపోతల పథకం ద్వారా శివరాంపురం, సవర శివరాంపురం, వెంకటాపురం గ్రామాలకు సాగునీరు సరఫరా అవుతోంది. వెంకటాపురం గ్రామంలోని చెరువుకు నీరు అందించేందుకు పైప్‌లైన్‌కు ఉన్న కప్పును తొలగించడంతో ఎత్తిపోతల నుంచి నీరు బయటకు ప్రవహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పరిసర ప్రాంతాల్లో నీరు విస్తరిస్తూ కనిపించింది. ఈ పథకం ద్వారా సాగునీరు అందడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే పైప్‌లైన్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకుని నీటి వ ృథా కాకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## రచయిత కోదండరావుకు పరామర్శ



**మందస, డిసెంబరు 29(వార్త):** మందస పట్టణానికి చెందిన రచయిత మామిడి కోదండరావుకు పలువురు పరామర్శించారు. రచయిత మామిడి కోదండరావు మాత ృ వియోగం కలిగింది. ఆయన మాత ృమూర్తి గంగారత్నం మరణించారు. ప్రజావిజ్ఞాన వేదిక సభ్యులు ఆయన కుటుంబానికి పరామర్శించారు. ప్రజా విజ్ఞాన వేదిక మందస మండలం కన్వీనర్ మార్పు జగన్మోహనరావు మాట్లాడుతూ గంగారత్నం మరణం ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేంద్రియానాం నయనం ప్రధానమని, అటువంటి నయనాలను గంగారత్నం కుటుంబం సమాజానికి వితరణ చేయడం సమాజానికి మార్గదర్శమన్నారు. ఆమె అమరజీవిగా ఉండాలనే చిరకాల కోరికను కోదందారావు తీర్చారని కొనియాడారు. నల్ల హడ్డి, కొర్నాన ఉమాపతి, దేవాది నారాయణ, సవర సోములయ్య, పులారి దుర్యోధన, తెంబ కాళిదాసు తదితరులు పాల్గొని మామిడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నేత్రదానం చేసిన గంగారత్నంకు ప్రశంశలు కురిపించారు. ఈ సందరరేగా ఆమె చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత



**సారవకోట, డిసెంబరు 29 (వార్త):** ఆధ్యాత్మిక చింతన ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ ప్రవచనకారులు, పాలకొండ శ్రీసత్య సాయి బాబా ఆశ్రమ ప్రతినిధి ఎన్.వి. రమణ అన్నారు. ఆదివారం సారవకోట మండలం బుడితి గ్రామంలోని గీత ఆశ్రమంలో సత్సంగ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన భగవద్గీతలో శ్రీక ృష? పరమాత్మ ఉపదేశించిన భక్తి, జ్ఞానం, వైరాగ్యాలకు సంబంధించిన శ్లోకాల సారాంశాన్ని సులభంగా వివరించారు. ఆధ్యాత్మిక విలువలు జీవితంలో నైతికతను, సమతుల్యతను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. సత్సంగ సమావేశంలో గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు, ప్రవచనకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక సందేశాలను ఆసక్తిగా వినిపించారు. ఈ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను మరింత బలపరిచిందని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ అండర్-15 వాలీబాల్ టీమ్ కెప్టెన్‌గా చరణ్

**పలాస, డిసెంబరు 29 (వార్త):** జాతీయ అండర్ -15 వాలీబాల్ టీమ్‌కు కెప్టెన్ గా "చరణ్"ను ఎంపిక చేశారు. జాతీయ వాలీబాల్ టీం పలాస మండలం అంతర్గడ్డ గ్రామానికి చెందిన అట్టాడ చరణ్ కెప్టెన్ ఎంపిక కావడంతో సోమవారం అంతర కూడ్డ గ్రామంలో అట్టాడ చరణ్‌కు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందరరేగా పలువురు వక్తలు మాట్లాడుతూ చరణ్ విద్యలో రాణిస్తూ ఆటల్లో మేటిగా కొనసాగుతూ ఈ ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన చరణ్ ఆట తీరును ప్రశంసించారు. ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు చైనా వేదికగా జరిగిన ఇంటర్నేషనల్ స్కూల్ ఛాంపియన్ షిప్ అండర్ 15 వాలీబాల్ పోటీలో ఇండియా తరపున వ్యవహరించి ఆ పోటీల్లో త ృతీయ స్థానం నిల్చి కాంస్య పథకం కైవసం చేసుకోవడంలో చేసుకోవడంలో కీలక భూమి పాత్ర పాటించారని చెప్పారు. ఈ పోటీల్లో భారత్ తరపున కీలక సభ్యునిగా వ్యవహరిస్తూ చరణ ప్రతిభను జట్టు యాజమాన్యం జాతీయ వాలీబాల్ ఫెడరేషన్, సాయి స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీం ప్రశంసించింది. గతంలో జూలై 12 నుంచి 19 వరకు థాయిలాండ్ వేదికగా అండర్ 16 విభాగంలో చాంపియన్షిప్ కైవసం చేసుకోవడంలో భారత జట్టును తృతీయ స్థానం నిలబెట్టారు. పలువురు గ్రామస్తులు అభినందనలు, ప్రశంసలు తెలియజేశారు.



# ట్రేడ్ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి

## - ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావు



**పలాస, డిసెంబరు 29 (వార్త):** ఏపిటిపిసి కార్పొరేషన్ అభివ ృద్ధికి నా వంతు క ృషి చేస్తానని ఏపిటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు స్పష్టం చేశారు. అమరావతిలోని ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ అధ్యక్షతన ఏపీటీపీసీ 63వ బోర్డు వేశాన్ని సోమవారం నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావుని కార్పొరేషన్ ఎండీ శేఖర్ బాబు పుష్పగుఛ్ఛతో స్వాగతం పలికారు. ఈ సమావేశంలో ప్రధానంగా చిత్తూరు ఫుడ్ ప్రాసెసింగ్ టెండర్ ప్రక్రియ, టెండర్ కమిటీ బిడ్స్ విడుదల తదితర అంశాలపై బోర్డు సమావేశంలో చర్చించడం జరిగింది. ఏపీటీపీసీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి గత పదమూడు నెలల్లో ఈ అంశంపై అనేకసార్లు బోర్డ్ మీటింగ్ లో రివ్యూలు చేసి నేడు లెటర్ ఆఫ్ అవార్డ్ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు చైర్మన్ పాత్ర ఎనలేనిది బోర్డు సభ్యులు స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం సిమెంట్ సరఫరా ప్రక్రియ సంబంధించిన జీవో విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వ పనులులకు సిమెంట్ ఏపీటీపీసీ నుండి నేరుగా జరిగేలా ప్రభుత్వంతో మాట్లాడాలని తెలిపారు. రానున్న రోజుల్లో కార్పొరేషన్ అభివ ృద్ధికి నా వంతు క ృషి చేస్తానని అందుకు మీ సహకారం ఉండాలని, సంస్థ బలోపేతం అయితే ఆ పేరు ఉద్యోగులకే దక్కుతుందని అన్నారు. అధికారులకు, సిబ్బందికి చైర్మన్ ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశానికి చైర్మన్ వజ్జ బాబూరావుతో పాటు వైస్ చైర్మన్ %డ% ఏం.డి శేఖర్ బాబు, ఆర్థిక శాఖ స్పెషల్ సెక్రటరీ ఆదినారాయణ, జేడి ఏపీఐఐసీ(ఓ ఎస్ డి) దాసరి శ్రీధర్, ఏపీటీపీసీ జిఎం హనుమాన్ నాయక్ ఏపీటీపీసీ కంపెనీ సెక్రటరీ కరుణాకర్ రెడ్డి, ఆడిట్ మేనేజర్ శ్రీరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్తశుద్ధితో సేవలందించాలి

## - అంగన్వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచన



**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలంటే విధుల్లో చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అంగన్వాడీ కార్యకర్తలకు సూచించారు. పోలాకి మండలం కత్తిరివానిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నరసన్నపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో మినీ అంగన్వాడీ కార్యకర్తల నుంచి మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలుగా పదోన్నతి పొందిన 33 మందికి నియామక ఉత్తర్వుల ప్రతులను ఆయన అందజేశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. విధుల్లో ఎవరిపట్లనూ దురుసుగా ప్రవర్తించకూడదని, అంకితభావంతో అందించే సేవలే సమాజంలో గుర్తింపునిస్తాయని పేర్కొన్నారు. మహిళల అభ్యుదయమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలను తమ సొంత బిడ్డల్లా చూసుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని తెలిపారు. పిల్లల సంరక్షణలో అమ్మలాగా, మార్గనిర్దేశంలో బాగోలాగా వ్యవహరించాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ, తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా మార్పు చేస్తూ తమ జీవితాలకు వెలుగు నింపిన కూటమి ప్రభుత్వానికి క ృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పీఓ, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంశధారను సకాలంలో అందించారు..ఆదుకున్నారు..!

## -కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన నీటి సంఘం సభ్యులు ..సన్మానం



**పలాస, డిసెంబరు 29 (వార్త):** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కి నీటిసంఘ అధ్యక్షులు గోనప నిరంజన్, టిసి సభ్యులు కూటమి నాయకులు సోమవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా నీటి సంఘం అధ్యక్షులు నిరంజన్ మాట్లాడుతూ పలాస ప్రాంతానికి వంశధార ప్రాజెక్టు నుంచి సాగునీరు సకాలంలో అందించడం రైతుల అభివృద్ధికి కీలకమని చెప్పారు. గతంలో ఎమ్మెల్యే గౌతు శిరీష ఎన్నికల హామీని నెరవేర్చి టెక్కలిపట్నం కాలువకు నీటిని తీసుకువచ్చిన సందర్భం ఉందని, సాగునీరు సమస్యలు, వంశధార ప్రధాన ఎడమ కాలువలో పూడికలు, షట్టర్ల కొరత, నాచు పేరుక్పోవడం వల్ల నీరు మందకొడిగా వస్తుందని తెలిపారు. టెక్కలి, పలాస, నందిగామ మండలాల శివారు భూములకు పూర్తి నీరు చేరడం లేదని, ఇది 56 వేల ఎకరాల ఆయ కట్టును ప్రభావితం చేస్తోందన్నారు. కాలువ డీ-సిల్టింగ్, షట్టర్ల స్థాపన, సిబ్బంది పెంపు అవసరమని చెప్పారు. ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు 47 పనులు చేపట్టినప్పటికీ, సకాల అమలు రైతులకు లాభం కలిగిస్తుందని తెలిపారు.వంశధార ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లా పలాస ప్రాంతంలో 3.07 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం కలిగి ఉందని, స్థానిక రైతుల సమ ృద్ధికి ఇది ప్రాణమని చెప్పారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి మేరకు పలాస ప్రాంతంనకు నీటిని విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశయన సాధికారిత రాష్ట్ర మెంబర్ బూర్ల కృష్ణంరాజు, కూటమి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహకం

**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ఉత్సాహభరితంగా క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వైఎంసీఏ, ఏ, బీ జట్లు పాల్గొని ప్రతిభను చాటాయి. ఉత్కంఠభరితంగా సాగిన పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు వైఎంసీఏ ఆధ్వర్యంలో సెక్రటరీ గొద్దు చిట్టిబాబు బహుమతులు అందజేశారు. అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ, క్రీడాకారుల అభివృద్ధికి ప్రోత్సాహకం ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే యువతకు పి-4 కార్యక్రమం ద్వారా అవసరమైన సహకారం, ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధిస్తారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఒడియా బ్రాహ్మణుల ఐక్యతతోనే హక్కుల సాధన

**మందస, డిసెంబరు 29(వార్త):** ఒడియా బ్రాహ్మణులంతా సంఘటితం కావాలని, దీంతోనే హక్కులు సాధించుకోగలమని బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. పలాస నియోజకవర్గంలో గల పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన జైజగన్నాథ ఒడియా బ్రాహ్మణ సంఘ సభ్యులంతా మందస మండలం భేతాళపురంలో సమీపంలో గల బీచ్ లో వనభోజన కార్యక్రమం చేపట్టారు ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో జైజగన్నాథ ఒడియా బ్రాహ్మణ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్ త్యాడి, బాబురావు పండా మాట్లాడుతూ సంఘంలో బ్రాహ్మణ సంఘ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, దీనికి ప్రతీ ఒక్కరి సహకారం అవసరమన్నారు. రానున్న కాలంలో బ్రాహ్మణ సంఘ అభివృద్ధికి ప్రణాళికలు చేపడుతున్నామని, సంఘంలో మెంబర్ షిప్ అందజేస్తున్నామని తెలిపారు. అనంతరం సంఘ సమస్యలపై చర్చలు జరిపారు. సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఆట, పాట, మనోవికాస కథలు, గేమ్స్ తో వనభోజన కార్యక్రమం హుషారుగా సాగింది. కార్యక్రమంలో సంఘ సభ్యులు రాఘవ పండా, శశికుమార్, బ్రహ్మ, సంతోష్ కుమార్, మనోజ్ కుమార్ పండా, దేవేంద్ర రాముకొండ, సూర్యనారాయణ పండా, సంతోష్ పాడి పూజారి రవి, నారాయణ పండా, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## 5 నుంచి ఫైనల్ అసెస్మెంట్-3 పరీక్షలు



**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** వచ్చే ఏడాది జనవరి 5వ తేదీ నుంచి నిర్వహించనున్న ఫైనల్ అసెస్మెంట్--3 పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంఈఓ ఉప్పాడ శాంతారావు తెలిపారు. సోమవారం ఈ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాలు అధికారికంగా అందాయని ఆయన పేర్కొన్నారు. పరీక్షలతో పాటు ప్రతి పాఠశాలకు అవసరమైన ఎఫ్ఎల్ఎన్ కిట్లు కూడా చేరుకున్నాయని, వీటిని ఆయా పాఠశాలలకు త్వరలోనే పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ పరీక్షలు ఒకటవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలకు హాజరయ్యేలా పాఠశాలల యాజమాన్యాలు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఉపాధ్యాయులు పరీక్షల నిర్వహణలో పూర్తి సహకారం అందించాలని ఎంఈఓ సూచించారు. ఈ పరీక్షలు విద్యార్థుల అభ్యాస స్థాయిని అంచనా వేయడంలో కీలక పాత్ర పోషిస్తాయఅన్నారు.

## మినీ అంగన్వాడీలు అప్‌గ్రేడేషన్




**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** ప్రభుత్వ ఆదేశాల మేరకు మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఐసీడీఎస్ పీవో శోభారాణి తెలిపారు. ఆదివారం సాయంత్రం నరసన్నపేటలో ఆమె మాట్లాడుతూ, పోలాకి మరియు నరసన్నపేట పరిధిలో ఉన్న మొత్తం 33 మినీ అంగన్వాడీ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాలుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ నిర్ణయంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మరింత మెరుగైన పోషకాహారం, ఆరోగ్య సేవలు, ప్రీ-స్కూల్ విద్య అందుబాటులోకి రానున్నాయని ఆమె పేర్కొన్నారు. అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, సిబ్బంది నియా మకాలు పూర్తి చేసి త్వరలోనే ఈ కేంద్రాలను పూర్తిస్థాయిలో కొనసాగిస్తామని శోభా రాణి స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యతో గ్రామీణ ప్రాంతాల్లో ఐసీడీఎస్ సేవలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## పశు వైద్య కేంద్రానికి ప్రహరీ మంజూరు

### -సారవకోటలో రూ.3 లక్షలతో పనులు ప్రారంభం



**సారవకోట, డిసెంబరు 29 (వార్త):** సారవకోటలోని ప్రభుత్వ పశు వైద్య కేంద్రానికి ఎట్టకేలకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. సుమారు రూ.3 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టి, ఆదివారం పనులను ప్రారంభించారు. ఇంతకాలం పశు వైద్య కేంద్రానికి ప్రహరీ లేకపోవడంతో వర్షాకాలంలో వరద నీరు కేంద్ర ప్రాంగణంలోకి చేరి సిబ్బంది, పశుపాలకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా ఔషధాల భద్రత, పశువుల చికిత్స సమయంలో సమస్యలు తలెత్తేవని పేర్కొన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయితే వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు కేంద్ర భద్రత మరింత మెరుగుపడనుందని సిబ్బంది అభిప్రాయపడ్డారు. ఈ పనులు త్వరితగతిన పూర్తి చేసి పశుపాలకులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు.

## 2 నుంచి బిరుసువాడలో రీ సర్వే

**సోంపేట, డిసెంబరు 29 (వార్త):** సోంపేట మేజర్ పంచాయతీ బిరుసువాడ రెవెన్యూ గ్రామంలో జనవరి 2 నుంచి మీ భూమి మీ హక్కు కార్యక్రమం కింద రీ సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ తాసిల్దార్ మహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శ్రీ సయన వీధిలో సోమవారం రైతులతో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందరరేగా డీటీతోపాటు మండల సర్వేయర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ రి సర్వే యొక్క ప్రయోజనాలను వివరించారు. ఫ్రీ సర్వే జరిగే సమయంలో రైతులు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డు మొబైల్ నెంబరు తో పొలాల వద్దకు హాజరుకావాలని సంబంధిత సిబ్బందికి పూర్తి సమాచారం అందించి కొత్తగా పాస్ పుస్తకాలు పొందాలని సూచించారు. భూములకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉన్న రీ సర్వే ద్వారా దాదాపు పరిష్కారమవుతాయని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతు బీన ఆనందరావు, చిత్రాడ శ్రీనివాస మాట్లాడుతూ బిరుసువాడ రెవెన్యూలో చెరువుల ఆక్రమణలకు సంబంధించి ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయని వాటిపై దృష్టి సారించి ఈ సర్వేలో పరిష్కారం చేయాలని రైతులకు ప్రయోజనం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష?వేణి సచివాలయం సర్వేయర్ శంకర్ పొడుగు కామేష్ బీన ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ



**సారవకోట, డిసెంబరు 29 (వార్త):** సారవకోటలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు ఆత్మరక్షణపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆ పాఠశాలలో చదువుతున్న బాలికలకు అవసరమైన సందల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలనే అంశాలపై ట్రైనర్లు అవగాహన కల్పించారు. అనూహ్య పరిస్థితుల్లో ధైర్యంగా స్పందించడం, ప్రమాదాన్ని ఎదుర్కొనే పద్ధతులు, ప్రాథమిక రక్షణ చర్యలు వంటి అంశాలను ప్రాయోగికంగా వివరించారు. బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ఈ శిక్షణల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. మండలంలోని నాలుగు ఉన్నత పాఠశాలలతో పాటు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ)లో కూడా ఈ ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంపై బాలికలు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దేవాదిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** దేవాది గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించినట్లు ఎంపీపీ అరంగి మురళీ ధర్ తెలిపారు. సోమవారం దేవాది గ్రామ పరిధిలోని కల్వర్టుపై సిమెంట్ పలకలు ఏర్పాటు చేయడానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ.2 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన వివరించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన పనులను దశలవారీగా చేపడుతున్నామని, ప్రజలకు ఉపయోగపడే ప్రతి అభివృద్ధి కార్యక్రమానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఎంపీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాది సర్పంచ్ మంతెన రాము, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వారు తెలిపారు.

## ఇష్టంగా చదివితేనే విజయం

### -ఎంఈఓ పేడాడ దాలినాయుడు

**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** విద్యార్థులు కష్టంగా చదవడం కంటే ఇష్టపడి చదవగలిగితే అనుకున్న ఫలితాలను సులువుగా సాధించవచ్చని మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పేడాడ దాలినాయుడు అన్నారు. సోమవారం నరసన్నపేట మండలం సుందరాపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా విద్యార్థులతో మాట్లాడిన ఎంఈఓ దాలినాయుడు, చదువుపై ఆసక్తిని పెంచుకోవడం, సమయాన్ని సక్రమంగా వినియోగించుకోవడం ఎంతో అవసరమని సూచించారు. స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానికి అనుగుణంగా ప్రణాళికబద్ధంగా చదివితే తప్పకుండా విజయం సొంతమవుతుందని తెలిపారు. పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ నిరంతర సాధన చేస్తే మంచి ఫలితాలు సాధ్యమని ఆయన విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం ప్రారంభానికి సిద్ధం

### -సంక్రాంతికి ప్రారంభం

### -వైఎంసీఏ కార్యదర్శి చిట్టిబాబు

### -పనుల పరిశీలన



**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** ఇండోర్ స్టేడియం పేరుతో నిర్మిస్తున్న ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం సంక్రాంతి పండుగ నాటికి ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని వైఎంసీఏ కార్యదర్శి గొద్దు చిట్టిబాబు తెలిపారు. ఆదివారం స్థానిక స్టేడియంలో జరుగుతున్న నిర్మాణ పనులను క్రీడాకారులతో కలిసి టీడీపీ నాయకులు పరిశీలించారు. ఈ సందరరేగా చిట్టిబాబు మాట్లాడుతూ, రెండు కోట్ల రూపాయలతో ప్రారంభమైన ఈ క్రీడా వికాస కేంద్రానికి అదనంగా మరో రూ.42 లక్షలు మంజూరు కావడంతో పనులలో వేగం పెరిగిందని తెలిపారు. నూతన వసతులతో క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అవకాశాలు కల్పించడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. స్టేడియం నిర్మాణం పూర్తయితే ప్రాంత యువతకు క్రీడలపై ఆసక్తి మరింత పెరిగి, ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారని క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు. సంక్రాంతికి కేంద్రం ప్రారంభం కావడం ద్వారా క్రీడాకారులకు కొత్త ఉత్సాహం లభించనుందని నిర్వాహకులు తెలిపారు.

# ప్లాట్‌ఫాంపైనే వ్యర్థాలు..!

### నరసన్నపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల అవస్థలు



**నరసన్నపేట, డిసెంబరు 29 (వార్త):** నరసన్నపేట ఆర్టీసీ బస్టాండ్ లోని కాంప్లెక్స్ ప్లాట్‌ఫాం వద్ద వ్యర్థాలు పేరుకుపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ కాంప్లెక్స్‌లో జరుగుతున్న మరమ్మతుల పనుల సందర్భంగా వెలువడుతున్న మట్టి, ఇతర వ్యర్థాలను నేరుగా ప్లాట్‌ఫాం వద్దే వేయడంతో బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు ప్లాట్‌ఫాంపై నడవలేక ఇబ్బంది పడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటికీ వాటిని తొలగించేందుకు కనీస చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

రోజూ వందలాది మంది రాకపోకలు సాగించే కీలకమైన బస్టాండ్‌లో ఈ తరహా నిర్లక్ష్యం శోచనీయమని ప్రయాణికులు పేర్కొంటున్నారు. తక్షణమే వ్యర్థాలను తొలగించి, ప్లాట్ ఫాంను శుభ్రపరచి ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని ప్రజలు, ప్రయాణికుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జైలులో వివక్షకు తావుండకూడదు

*** జిల్లా జడ్జి, కలెక్టర్ * అంపోలు జిల్లా జైలును తనిఖీ * ఖైదీల సమస్యలు, చట్టపరమైన సాయంపై ఆరా**



**శ్రీకాకుళం, డిసెంబరు 29(వార్త):** జైళ్లలో కుల వివక్ష లేదా మరే ఇతర వివక్షాపూరిత పద్ధతులకు తావుండకూడదని, ఖైదీలందరూ సద్బుద్ధితో మెలిగి సామాజిక పౌరులుగా ఎదగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జూనైద్ అహ్మద్ మౌలానా పేర్కొన్నారు. సోమవారం అంపోలులోని జిల్లా జైలును 'బోర్డ్ ఆఫ్ విజిటర్స్' సభ్యులతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి తదితరులు జడ్జి వెంట ఉన్నారు. 2023 జైలు మాన్యువల్‌లో నిర్దేశించిన నిబంధనల ప్రకారం జైలులోని రికార్డులను అధికారులు పరిశీలించారు. ముఖ్యంగా విచారణకు హాజరుపరచని ఖైదీల వివరాలను, గరిష్ట శిక్షా కాలంలో సగం లేదా మూడింట ఒక వంతు పూర్తి చేసుకున్న అండర్ ట్రయల్ ఖైదీల సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగినంత న్యాయ ప్రాతినిధ్యం లేని ఖైదీలకు తక్షణమే చట్టపరమైన జోక్యం అంటే బెయిల్ దరఖాస్తులు, ఇతర ఉపశమనాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జైలులో పని చేస్తున్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల పనితీరును జడ్జి సమీక్షించారు. రిజిస్టర్లు, కేసుల రికార్డుల నిర్వహణను తనిఖీ చేయడంతో పాటు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు క్రమం తప్పకుండా జైలును సందర్శించి ఖైదీలతో మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు, చీఫ్ మెడికల్ ఆఫీసర్, జైలు సూపరింటెండెంట్, ఆర్ అండ్ బి అధికారులు, జిల్లా విద్యాశాఖాధికారి, సాంఘిక సంక్షేమ శాఖాధికారి, ఉపాధి, వ్యవసాయ, పారిశ్రామిక శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546